క్లుప్తంగా

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

సత్తెనపల్లి: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల10 న డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి. కుమార్ గురువారం తెలిపారు. 10న ఉదయం 11.00 గంటల నుంచి 12.00 వరకు డయల్ యువర్ డీఎం జరుగుతుందన్నారు. ప్రయాణికుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరుకు ఫోన్ చేసి తెలియచేయాలన్నారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు, శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి: పట్టణంలోని గుంటూరు రోడ్‌లో గల బ్రహ్మశ్రీ చింతాడ స్వప్రకాష్ గురూజీ నిర్మించిన శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమంలో కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ వంశ పారంపర్య ధర్మకర్త మఠాధిపతులు లలితాంబ మాతాజీ గురువారం తెలిపారు. ఆశ్రమంలో ప్రతిష్ఠించిన బాలా త్రిపురసుందరి అమ్మవారు, మల్లిఖార్జున స్వామికి, పాదరస శివలింగానికి, భూగర్భంలో వెలసిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రతినిత్యం మహాన్యాస రుద్రాభిషేకాలు జరపనున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం సత్యనారాయణ, కేదారేశ్వర వ్రతం, ప్రతి బుధవారం లక్ష్మీగణపతి హోమం, ప్రతి సోమవారం రుద్ర హోమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపారాధన, జ్వాలా తోరణం, భజన సంకీర్తన జరుగుతాయన్నారు. అభిషేకాలు జరిపించు కోదలచినవారు తమ గోత్ర నామాలను ఆశ్రమం వద్ద నమోదు చేసుకోవలసినదిగా తెలిపారు. పూర్తి వివరాలకు 9491300312 నంబర్‌లో సంప్రదించ వచ్చునన్నారు.

అవినీతి రహిత పాలనకు జగనే కావాలి



పెద్దమక్కెనలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం, నాయకులు



పెద్దమక్కెనలో అభివృద్ధి, సంక్షేమ షైలాన్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం, నాయకులు

- సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి
- పెద్దమక్కెనలో అట్టహాసంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం
- పెదకూరపాడు-1 సచివాలయం పరిధిలో డీబీటీ ద్వారా రూ.18,40,66,252 నాన్ డీబీటీ ద్వారా రూ.26,00,51,946

సత్తెనపల్లి: అవినీతి రహిత పాలన సాగించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన గ్రామంలోని సచివాలయాన్ని గురువారం సందర్శించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి నాలుగున్నరేళ్లలో ఖర్చు చేసిన రూ. 29,93,47,863 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దమక్కెన, గర్నెపూడిలో వైఎస్సార్ సీపీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు యువతకు ఉపాధి కల్పన కోసం పారిశ్రామిక అభివృద్ధితో అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వారి ఇంటి ముంగిటకే చేరుస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాడు-నేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చారని, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు చెప్పేందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి మీ ఇంట్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి జరిగిందని నమ్మితేనే జగన్‌మోహన్‌రెడ్డి అనే నన్ను ఆశీర్వదించండి అని సీఎం జగన్ కోరుతున్నారని, తాము చేసిన అభివృద్ధిని చూసి ఓటేయమని అడిగే ధైర్యం ప్రతిపక్షాలకు లేదన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తంరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో జీవీ సత్యనారాయణలు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వద్దుల వేమారెడ్డి, సంకటి శ్యాంసన్, నందిగామ యలమంద, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, రవీంద్రారెడ్డి, గాలి వెంకటేశ్వరరావు, గుగ్గిలం అంకమ్మ, కె.శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, కాశిమాల ఓబయ్య, బిల్లా రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెదకూరపాడు సచివాలయం-1లో సంక్షేమ బోర్డులను ఆవిష్కరిస్తున్న స్థానిక నేతలు



దేచవరంలో డిస్‌ప్లే బోర్డు ప్రదర్శిస్తున్న మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పలువురు నాయకులు

ఇందుకే జగనన్న మళ్లీ కావాలి..

పెదకూరపాడు: పెదకూరపాడు సచివాలయం-1 పరిధిలో డీబీటీ ద్వారా రూ.18,40,66,252 నాన్ డీబీటీ ద్వారా రూ.26,00,51,946 సంక్షేమ నిధులు అందించినందుకే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కావాలని కోఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ సాంబిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనరు షేక్ మస్తాన్ షరీఫ్, సచివాలయ కన్వీనర్ అనిల్ కుమార్ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం గురువారం పెదకూరపాడులోని సచివాలయం-1 పరిధిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు వైస్ ఎంపీపీ షేక్ చాంద్ బాషా, కంకణాల శివాజీ, నల్లపాటి యోహాన్, కంచర్ల గోవిందరావు, చింతాబత్తిన ఆంతోని, వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. స్థానిక మహాలక్ష్మీ చెట్టు వద్ద లబ్ధిదారులతో ముచ్చటించారు. వైఎస్సార్‌సీపీ జెండాను సచివాలయ పరిధిలో ఆవిష్కరించారు. అనంతరం 15 గృహాలను సందర్శించి వారికి అందిన సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. వారి వద్ద నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పలు సమస్యలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పద్మావెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సచివాలయంలో నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సూచిక బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ నాయకులతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలన్నా, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నాలుగున్నరేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాలలో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయని, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎంతమంది కలసి వచ్చిన పేదల ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ వైఎస్సార్‌సీపీకి అధికారం కట్టబెట్టడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీడీవో వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి హనుమాయమ్మ ప్రతాప్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ బద్దూరి శ్రీనివాసరెడ్డి, పమ్మి నర్సిరెడ్డి, బద్దూరి శేషిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, చిమటా సైదయ్య, బాబు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

బెల్లంకొండ: గ్రామాలను అభివృద్ధి పథంలో నడపించడమే ధ్యేయంగా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల పనితీరును వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామాలలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని, పనిచేయకుండా ఉన్న బోర్లను గుర్తించి వాటికి మరమ్మతులు చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని నందిరాజుపాలెం గ్రామంలో ఇప్పటికే పనులు చివరి దశకు వచ్చినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాలలో కూడా ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి జలజీవన్ మిషన్ చేపట్టాలని కోరారు. అదే విధంగా గ్రామాలలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ వంద పని దినాలు పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేయించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో నిర్మాణంలో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో భవనం వెంకటరెడ్డి, తహసీల్దార్ క్షమారాణి, వైస్ ఎంపీపీలు బూదాటి మరియమ్మ, షహనాజ్ బేగం, ఎంపీటీసీలు మర్రి శ్రీనివాసరెడ్డి, మాదాసు రాంబాబు, చిట్టింశెట్టి శివనాగమణి, రేగులగడ్డ తిరుపతమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు మేలు జరగాలంటే జగనే రావాలి

- వైద్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి
- పట్టణంలోని 21 22 వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం



అభివృద్ధి, సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ నాగభూషణ్‌రెడ్డి, డాక్టర్ గీతాహసంతి

సత్తెనపల్లి: రాష్ట్రంలోని పేదలకు మేలు జరగాలన్నా ... బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నా ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి 21, 22 వార్డులకు చెందిన 10వ సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. కోవిడ్ కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చకుండా వంచించాడని దుయ్య బట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో 4.93 లక్షల ఉద్యోగాలు యువతకు ఇచ్చారన్నారు. అవినీతి లేని పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకే 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా అర్హులందరూ సంక్షేమ పథకాలు పొందాలంటే మరోసారి జగనన్నే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతహసంతి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆయా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో కేవలం సంక్షేమానికే రూ.28,35,23,717 ఖర్చు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తూ పేదల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు. కేవలం ఎన్నికలప్పుడే టీడీపీ నాయకులకు ప్రజలు గుర్తుకు వస్తారని, ఎనలేని ప్రేమ వలకబోస్తారన్నారు. ప్రజలను మోసగించేందుకు ప్రతిపక్షపార్టీలు నానాపాట్లు పడుతున్నాయని దుయ్యబట్టారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివ ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలిలు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు కాకుమాను రవికుమార్, శెట్టి ఆనంద్, ఆకుల రమేష్, శెట్టి శ్రీనివాసరావు, బండి మల్లికార్జునరెడ్డి, తుమ్మల వెంకటేశ్వరరావు, దేవరశెట్టి రవికుమార్, వల్లెం నరసింహారావు, షేక్ గని, కొణతం స్వాతి, రామారావు, కళ్యాణ్, మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మునగోడులో పల్లెకు పోదాం



మునగోడులో వై ఏపీ నీడ్స్ జగన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేకల హనుమంతరావు

అమరావతి: మండల పరిధిలోని మునుగోడు గ్రామ సచివాలయంలో పల్లెకుపోదాం (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు మేకల హనుమంతరావు ప్రారంభించారు. సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివద్ధి పనుల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.32 కోట్లు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల రూపంలో మునుగోడు గ్రామానికి అందించాన్నారు. 2024లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తే మండలంలో మరింత అభివృద్ధి చెందిన గ్రామంగా మునుగోడు ఆవిష్కృతమవుతుందన్నారు. గత పాలకులు మునుగోడును నిర్లక్ష్యం చేశారని, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మునుగోడు అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు, అలాగే మండల పరిషత్ నుంచి సుమారు రూ.50 లక్షల ఎంపీపీ నిధులను గ్రామానికి కేటాయించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు నంబూరు బాబురావు, ఈవోపీఆర్డీ గంగాధర్, సర్పంచి బంకా విష్ణు, సొసైటీ అధ్యక్షులు సింగం పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గణపా నర్సిరెడ్డి, మేకల శివశంకర్, బంకా బాబు, షేక్ హుస్సేన్, పలువురు గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గోళ్ళపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



గోళ్ళపాడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామ సచివాలయ పరిధిలోని గోళ్ళపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పక్కాల సూరిబాబు పాల్గొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గోళ్ళపాడు గ్రామ సచివాలయంలో గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కుందురువారిపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో పర్యటించి పది గృహాలపై జెండాలను కట్టించారు. అక్కడే బస చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపు అప్పమ్మ, చయికం వెంకటప్పారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ రామలింగారెడ్డి, ఎంపీటీసీ మేడా వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కళ్లం శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ చిరుగూరి రాయన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు శిరిగిరి గోపాలరావు, కుందురు శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, లక్ష్మయ్య, గోపు యలమందయ్య, సచివాలయ కన్వీనర్‌లు నాగరాజు, ప్రియాంక, కోటి తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

సత్తెనపల్లి: జిల్లా గ్రంథాలయాల సంస్థ ఆధ్వర్యంలోని సత్తెనపల్లి వైఎస్సార్ మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడతాయని లైబ్రేరియన్ కె.వాణి గురువారం తెలిపారు. 14న వారోత్సవాల ప్రారంభం సందర్భంగా బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, డ్రగ్స్‌పై అవగాహన, 16న వ్యాసరచన పోటీలు, 17న వక్తృత్వ పోటీలు, 18న డ్రాయింగ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, దిశ చట్టం గురించి అవగాహన, 20న వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతి ప్రదానం, అక్షరాస్యతా దినోత్సవం నిర్వహించబడతాయన్నారు. వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి

జిల్లా ఖజానా అధికారి వెంకటరామన్ స్వామినాథ్

పెదకూరపాడు: పింఛన్ దారులు లైఫ్ సర్టిఫికెట్‌ను జనవరి, ఫిబ్రవరిలో అందించాలని జిల్లా ఖజానా అధికారి వెంకటరామన్ స్వామినాథ్ కోరారు. గురువారం పెదకూరపాడులోని ఉప ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. శాఖపరమైన అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పథకాల అమలులో పారదర్శక పాలన

నకరికల్లు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా, పథకాల అమలులో ప్రభుత్వం పారదర్శక పాలన చేస్తుందని వైఎస్సార్ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని దేచవరం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు వెచ్చించిన నిధులు, చేపట్టిన పనుల డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీబీటీ ద్వారా రూ.20కోట్ల 54లక్షలు, నాన్ డీబీటీ ద్వారా రూ.7 కోట్ల 20 లక్షలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.6 కోట్ల 62 లక్షలు నిధులు ప్రభుత్వం వెచ్చించినట్లు తెలిపారు. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ నామేపల్లి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ భవనం రమణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు దొండేటి కోటిరెడ్డి, ఏరువ పెద్దిరెడ్డి, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ గిరిధర్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయించకూడదు

అచ్చంపేట: ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని, అధికధరలకు విక్రయించిన వారి లైసెన్స్‌లు రద్దుచేయడం జరుగుతుందని ఏవో వెంకటేశ్వర్లు హెచ్చరించారు. స్థానిక ఎరువుల, పురుగు మందు దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. స్టాక్ బోర్డులలో ఏ రోజు ధరలు ఆరోజు ఉంచాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ అప్‌డేటెడ్‌గా ఉంచుకోవాలన్నారు.

మాదిగల విశ్వరూపసభను జయప్రదం చేయండి

అచ్చంపేట: ఈ నెల 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అశోక్‌కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మండలంలోని చింతపల్లిలో గురువారం ఛలో సికింద్రాబాద్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారని చెప్పారు.


సామాజిక సాధికార
బస్సు యాత్ర
గతంలో సామాజిక న్యాయం, రాజ్యాధికారంవంటి మాటలు
పాలకులు గొప్పగా చెప్పుకొనుటకు ఉపయోగపడేవి కాని,
శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన తరువాత
యస్.సి., యస్.టి., బి.సి., మైనార్టీ వర్గాలకు దేశంలో
మరెక్కడ లేని విధంగా సామాజిక న్యాయాన్ని అచరణలో చూపారు.
జగనన్న ప్రభుత్వం నాలుగున్నర యేళ్ళలో చేసిన
పథకాల అమలుతో బడుగు, బలహీన వర్గాలకు
సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా
చేకూరిన లబ్ధిని తెలియజేసేందుకు మన ముందుకు వస్తున్నారు.
ఈ బస్సుయాత్ర దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం...
నంబూరు కళ్యాణ్ చక్రవర్తి
యువ నాయకులు, పెదకూరపాడు
యాత్ర షెడ్యూలు
ఈ రోజు మ॥ 3:30 గం॥లకు ధరణికోటలోని జె.బి. గార్డెన్స్ నుండి పాదయాత్ర బయలుదేరును
సా॥ 5:00 గం॥లకు అమరావతి మెయిన్‌రోడ్‌లో బహిరంగ సభ
ఈ బస్సుయాత్ర మరియు బహిరంగ సభలలో యస్.సి., యస్.టి., బి,సి., మైనారిటీ సోదర సోదరీమణులు,
వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయప్రార్థన...
శ్రీ నంబూరు శంకరరావు గారు
శాసనసభ్యులు, పెదకూరపాడు
పెదకూరపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ